జనగామ
బుధవారం 12 ఫిబ్రవరి 2025
WEDNESDAY, FEBRUARY 12, 2025

కేటీఆర్‌తో కేశిరెడ్డి మనోజ్‌రెడ్డి కుటంబ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే రాజయ్య

కేటీఆర్‌ను కలిసిన బీఆర్ఎస్ నేత మనోజ్‌రెడ్డి

చిల్పూరు,ఫిబ్రవరి 11 : అక్రమ కేసులో అరెస్టయి జైలులో ఉన్న బీఆర్ఎస్ స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ కోఆర్డినేటర్ కేశిరెడ్డి మనోజ్‌రెడ్డి రెండు రోజుల క్రితం బెయిల్‌పై విడుదలైన నేపథ్యంలో మంగళవారం హైదరాబాద్‌లో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను కుటుంబ సభ్యులతో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్యతో కలిసి మాట్లాడారు. అక్రమంగా కొందరు తనపై కేసులు నమోదు చేయించి జైలుకు పంపారని మనోజ్‌రెడ్డి వివరించారు. దీనిపై స్పందించిన కేటీఆర్ అక్రమ కేసులకు భయపడాల్సిన అవసరం లేదని, మీకు పార్టీ పరంగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలని సూచించారు. త్వరలోనే స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గానికి ఉప ఎన్నిక వస్తుందని, మళ్లీ ఎమ్మెల్యేగా తాటికొండ రాజయ్య ఎన్నికవుతారని కేటీఆర్ఎస్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీపతిపల్లి మాజీ సర్పంచ్ కేశిరెడ్డి ప్రత్యూషారెడ్డి, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

రైతులకు అందుబాటులో యూరియా : డీఏవో

కొన్నెలో క్రాప్ బుకింగ్‌ను పరిశీలిస్తున్న డీఏవో రామారావునాయక్

బచ్చన్నపేట, ఫిబ్రవరి 11 : యాసంగి సీజన్ పంటల సాగుకు యూరియా అందుబాటులో జిల్లా వ్యవసాయ అధికారి రామారావు నాయక్ అన్నారు. మంగళవారం మండలంలోని పలు గ్రామాలను సందర్శించారు. డిజిటల్ క్రాప్ బుకింగ్ విధానం, ఎరువుల లభ్యతపై పరిశీలించారు. కొన్నెలో రామారావునాయక్ మాట్లాడుతూ యూరియా 5046 టన్నులు, డీఏపీ 110 టన్నులు, పొటాష్ 437 టన్నులు, కాంప్లెక్స్ ఎరువులు 3427 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు. ప్రైవేటు డీలర్ల వద్ద 1531 టన్నులు, సొసైటీ, మార్క్‌ఫెడ్‌లో 2904 టన్నులు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ఆయన వెంట వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు బీనా, మండల వ్యవసాయాధికారి విద్యాకర్‌రెడ్డి, ఏఈవో భాగ్యలక్ష్మి ఉన్నారు.

వీవోఏ నుంచి రూ.5 లక్షలు రికవరీ

లింగాలఘనపురం, ఫిబ్రవరి 11 : మండలంలోని వడిచర్లలోని గ్రామైక్య సంఘాల్లో జరిగిన అక్రమాల నేపథ్యంలో అధికారులు మరో రూ.5 లక్షలు రికవరీ చేశారు. డ్వాక్రా గ్రూపులకు చెందిన డబ్బుల్లో అవినీతి జరగడంతో కొద్ది రోజులు అధికారులు విచారణ కొనసాగిస్తున్న విషయం తెలిసిందే. మదర్‌థెరిస్సా వీవోఏ నజ్మా నుంచి రూ.5 లక్షలు వసూలు చేసి పొదుపు సంఘాల్లో జమ చేసినట్లు ఐకేపీ ఏపీఎం శంకరయ్య తెలిపారు.



అరూరి రమేశ్‌ను పరామర్శిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మాజీ ఎమ్మెల్యే అరూరి రమేశ్‌కు పరామర్శ

రఘునాథపల్లి, ఫిబ్రవరి11: వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేశ్ తల్లి వెంకటమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ నేపథ్యంలో మృతురాలి కుటుంబాన్ని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వారాల రమేశ్‌యాదవ్ మండల నాయకులతో కలిసి మంగళవారం పరామర్శించారు. వెంకటమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గూడ కిరణ్‌కుమార్, యాదగిరి, కేశిరెడ్డి రాకేశ్‌రెడ్డి, శివరాత్రి రాజు, ఇమ్మడిశెట్టి రఘు, కడారి క్రాంతి పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★ Wanted PRO's / Agents for MBBS, B.Tech Abroad Admissions. Contact Immediately **Cell: 8121554649**

NTW-326594

CHANGE OF NAME

★I the undersigned signed **SHAMSHUNNISA BEGUM** (New Name) previously called **SHAMSHUNNISA** (Old Name) and residing at H.No. 5-5-104, Lashkarbazar, Hanamkonda. Hanamkonda Dist 506001, Telangana state India. And solemnly declare.

NTW-000

CHANGE OF NAME

★I, **SONY PULLA** (New Name) previously called **SONY GODISELA** (Old Name) and R/o at H.No. 2-11-493, Vidyaranyapuri, Hanamkonda, Hanumakonda District-506009, Telangana State, India, and solemnly declare.

NTW-000

HOUSE FOR SALE

★45 వ.గ.ల G+2 ఫర్నీషింగ్‌తో క్లియర్ టైటిల్ గలది. మెయిన్ రోడ్‌కు దగ్గరలో, రెనాల్డ్ స్కూల్ ఎదురుగా, ఎయిర్‌పోర్ట్ రోడ్, శంభునిపేట్, వరంగల్. సెల్: 9391565095/W: +18474431516.

NTW-6554

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777135
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

రేషన్ బియ్యాన్ని చూపుతున్న పోలీసులు

ఐదు క్వింటాళ్ల రేషన్ బియ్యం సీజ్

దేవరుప్పుల, ఫిబ్రవరి 11: మండలంలోని నీర్మాలలో అక్రమంగా నిల్వ చేసిన ఐదు క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని మంగళవారం సీజ్ చేసినట్లు ఎస్సై సృజన్‌కుమార్ తెలిపారు. నీర్మాలలోని కాడబోయిన నాగయ్య ఇంట్లో రేషన్ బియ్యం నిల్వ చేయడంతో అతడిపై నిత్యావసర వస్తువుల చట్టం ప్రకారం కేసు నమోదు చేసినట్లు వివరించారు. రేషన్ బియ్యం కొనడం, అమ్మడం నేరమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ మసూద్ అలీ పాల్గొన్నారు

దుర్గామాత ఆలయంలో చోరీ

పాలకుర్తి, ఫిబ్రవరి 11: మండలంలోని తీగారంలో దుర్గమ్మ ఆలయంలో చోరీ జరిగినట్లు స్థానికులు తెలిపారు. ఆలయంలోని హుండీని గుర్తు తెలియని వ్యక్తులు పగులగొట్టి చోరీకి పాల్పడ్డారు. మంగళవారం తెల్లవారుజామున గ్రామస్తులు పరిశీలించగా చోరీ వెలుగు చూసింది. దీనిపై పోలీసులకు సమాచారం అందించామని స్థానికులు తెలిపారు. ఈ విషయంపై ఎస్సై దూలం పవన్‌కుమార్‌ను వివరణ కోరగా గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడింది వాస్తవమేనన్నారు. బంగారం, నగదు ఎంత చోరీకి గురైందో తెలియదన్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఆయన విలేకరులతో వెల్లడించారు.

కాంగ్రెస్ మోసాలను ప్రజలకు వివరించాలి

- బీఆర్ఎస్ అభ్యర్థుల విజయానికి కార్యకర్తలు కృషి చేయాలి
- క్లస్టర్ పరిధిలోని సమావేశాల్లో జిల్లా నాయకుల పిలుపు



ఇటికాలపల్లిలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ క్లస్టర్ ఇన్‌చార్జిలు

బచ్చన్నపేట, ఫిబ్రవరి 11 : స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల విజయానికి కార్యకర్తలు కృషి చేయాలని పార్టీ క్లస్టర్ ఇన్‌చార్జిలు ముస్త్యాల దయాకర్, మహ్మద్ సమ్మద్, ఉడుగుల నర్సింహులు, సురేశ్‌గౌడ్ పిలుపునిచ్చారు. జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం మండలంలోని ఇటికాలపల్లి, రామచంద్రాపూర్ గ్రామాల్లో బీఆర్ఎస్ కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించారు. నాయకులు మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందాయని తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ సర్కారు అమలు చేయడం లేదన్నారు. దీంతో ప్రజలు ఆగ్రహంగా ఉన్నారని, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు చంద్రారెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు దూడల కనకయ్యగౌడ్, నాయకులు వెంకట్‌రెడ్డి, శ్రీపాల్‌రెడ్డి, ఆముదాల భూపాల్‌రెడ్డి, అంజ య్య, నర్సిరెడ్డి, రమేశ్, అశోక్, నాగరాజు, ఎల్లయ్య, కొల్గూరి రాములు పాల్గొన్నారు.

పార్టీని బలోపేతం చేయాలి

తరిగొప్పుల : గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తాచాటాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పింగిళి జగన్మోహన్‌రెడ్డి అన్నారు. ఆయా గ్రామాల పార్టీ కార్యకర్తలతో కలిసి మండల కేంద్రంలో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నిల్లో బీఆర్ఎస్‌ను అత్యధిక స్థానాల్లో గెలిపించేందుకు గ్రామశాఖ అధ్యక్షులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు ప్రణాళికను రూపొందించుకోవాలని ఆయన కోరారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయని కాంగ్రెస్ నాయకులను ప్రజలతో కలిసి నిలదీయాలని కోరారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌దే విజయమని స్పష్టం చేశారు.

నేడు ప్రత్యేక విద్యా సదస్సు

జనగామ, ఫిబ్రవరి 11 (నమస్తే తెలంగాణ) : 9, 10వ తరగతి విద్యార్థులకు బుధవారం ప్రత్యేక విద్యా సదస్సు నిర్వహిస్తున్నట్లు ప్రోగ్రాం చీఫ్ కోఆర్డినేటర్ వై.సంజీవరెడ్డి తెలిపారు. జనగామ, ఆబాద్, మిలీనియం, సూర్య, శ్రీసాయి, బిబాయ్స్, కింగ్స్ క్లబ్‌ల సంయుక్తంగా నిర్వహిస్తున్న సదస్సుకు ఫాకల్టీగా విజయవాడకు చెందిన పూర్వ జిల్లా గవర్నర్ కోటిరెడ్డి హాజరవుతారని తెలిపారు. అతిథులుగా జిల్లా విద్యాశాఖాధికారి ఎం రమేశ్, లయన్స్ జిల్లా గవర్నర్ కుందూరు వెంకట్‌రెడ్డి, పూర్వ జిల్లా గవర్నర్లు లవకుమార్‌రెడ్డి, కన్న పరశురాములు హాజరవుతారని పేర్కొన్నారు.

ఎల్లమ్మ పండుగకు విరాళం

లింగాలఘనపురం, ఫిబ్రవరి 11 : మండలంలోని నేలపోగుల మాజీ ఎంపీటీసీ గుగ్గిళ్ల నర్సయ్య ఎల్లమ్మ పండుగ వేడుల కోసం మంగళవారం రూ. 5 వేలు విరాళం అందించారు. స్థానిక అమ్మవారి ఆలయంలో పూజలు చేశారు. మాజీ సర్పంచ్ బొట్ల భాస్కర్‌కు విరాళాన్ని అందించారు.

ఆమరణ నిరాహారదీక్ష విరమించిన గాంధీనాయక్

గాంధీనాయక్‌కు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపచేస్తున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

కొడకండ్ల, ఫిబ్రవరి 11 : స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి అడ్డుగా ఉన్న ముగ్గురు పిల్లల నిబంధనను ఎత్తేవేయాలని కోరుతూ ఈ నెల 8న మండలంలోని గిర్నితండాలో ఆమరణ నిరాహార దీక్ష చేపట్టిన జీసీసీ మాజీ చైర్మన్ ధరావత్‌మోహన్ గాంధీనాయక్ మంగళవారం విరమించారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపజేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు గిర్నితండాకు వచ్చి గాంధీనాయక్‌కు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింప చేశారు. నాలుగు రోజుల క్రితం గాంధీనాయక్ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టిన విషయం తెలిసిందే. 1995 సంవత్సరం తర్వాత ఇద్దరికి మించి పిల్లలకు జన్మనిచ్చిన తల్లిదండ్రులకు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు అవకాశం ఇవ్వాలనేది న్యాయమైన డిమాండ్ అని దయాకర్ రావు అన్నారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం వెల్లడించాలని కోరారు. ఈ కార్యాక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సిందె రామోజీ, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పేరం రాము, రైతుబంధు సమితి మండల మాజీ అధ్యక్షుడు దీకొండ వెంకటేశ్వర్‌రావు, మాజీ ఎంపీపీ ధరావత్ జ్యోతి, మాజీ వైస్ ఎంపీపీ దీకొండ రమేశ్, నియోజకవర్గ సోషల్‌మీడియా కోఆర్డినేటర్ దేశగాని సతీశ్, గిర్నితండా మాజీ సర్పంచ్ రాజ్‌కుమార్, గ్రామ పార్టీ అధ్యక్షుడు వెంకన్ననాయక్ పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు మాజీ మంత్రి ఎర్రబెల్లి పరామర్శ

రేణుక అంత్యక్రియల్లో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

దేవరుప్పుల, ఫిబ్రవరి 11: మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు తోటకూరి మహంకాళి కోడలు తోటకూరి రేణుక మంగళవారం అనారోగ్యంతో మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించిన అనంతరం దహన సంస్కారాల్లో పాల్గొన్నారు. మరోవైపు పెదతండాలో బీఆర్ఎస్ నాయకుడు భూక్యా నంద అనారోగ్యంతో మృతి చెందగా అంతిమయాత్రలో నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ మండల అధ్యక్షకార్యదర్శులు తీగల దయాకర్, చింత రవి, మండల నాయకుడు పల్లా సుందరరాంరెడ్డి, రాసాల బయ్యాలు, చింత యాదగిరి, తోటకూరి దూడయ్య, తోటకూరి కొమురయ్య, లింగాల సత్తయ్య, ముక్కెర కొండయ్య, పెదతండా మాజీ సర్పంచ్ కోక్యానాయక్ పాల్గొన్నారు

జాతీయ స్థాయి
పోటీలకు పల్లగుట్ట విద్యార్థి

చిల్పూరు, ఫిబ్రవరి 11 : మండలంలోని పల్లగుట్ట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న వేల్పుల కార్తీక్ జాతీయ స్థాయి సబ్ జూనియర్స్ షూటింగ్ పోటీలకు ఎంపికయ్యాడు. గత నెలలో హైదరాబాద్‌లో నిర్వహించిన షూటింగ్ బాల్ రాష్ట్రస్థాయి ట్రయల్స్‌లో కార్తీక ప్రతిభ కనబర్చాడు. దీంతో ఈ నెల 21 నుంచి 23వ తేదీ వరకు నల్లగొండలో జరిగే నాలుగో సౌత్‌జోన్ –జాతీయ స్థాయి సబ్ జూనియర్స్ షూటింగ్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు అసోసియేషన్ జిల్లా కార్యదర్శి అన్నెపు కుమార్, పాఠశాల హెచ్ఎం కేతిడి. నరసింహారెడ్డి వెల్లడించారు. కార్తీక్‌ను పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ దేవ్ సింగ్, చిల్పూరు దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు అభినందించారు. భవిష్యత్‌లో ఆటల్లో మరింతగా రాణించాలని కోరారు.

విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో లక్ష్యాన్ని సాధించాలి

కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ షేక్‌రిజ్వాన్ బాషా

విద్యార్థులకు పరీక్షల సామగ్రి అందిస్తున్న రాజిరెడ్డి

నర్మెట, ఫిబ్రవరి 11: క్రమశిక్షణ, పట్టుదలతో లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్ బా షా విద్యార్థులను కోరారు. మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన ప్రేరణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కష్టపడి కాకుండా ఇష్టపడి చదువాలన్నారు. మంచి మార్కులు సాధించి జిల్లాను రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలుపాలని ఆయన కోరారు. విద్యార్థులు సమయానికి భోజనం చేయాలని, ఆరోగ్యంగా ఉంటేనే విద్యపై ఆసక్తి కలుగుతుందని పేర్కొన్నారు. తమ పిల్లల భవిష్యత్‌ను ఉజ్వలంగా తీర్చిదిద్దేందుకు తల్లిదండ్రులు సహకారం అందించాలని షేక్‌రిజ్వాన్‌బాషా కోరారు. అనంతరం వివిధ సబ్జెక్టులపై విద్యార్థుల్లో నెలకొన్న సందేహాలను నిష్ణాతులతో నివృత్తి చేశారు. విద్యార్థులందరూ పరీక్షకు హాజరై ఉత్తమ ఫలితాలు సాధించాలని కలెక్టర్ కోరారు. అనంతరం మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేశారు. విద్యార్థులకు ఏమైనా సమస్యలున్నాయా అని తరగతి గదులకు వెళ్లి అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా అని తెలుసుకున్నారు. ఆటలకు క్రీడా సామాగ్రి లేదని విద్యార్థులు తెలుపగా స్పందించిన కలెక్టర్ వీటిని వెంటనే సమకూర్చాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రమేశ్, ఎంఆర్‌వో రామానుజాచారి, ఎంఈవో ఐలయ్య, ఏఎంవో శ్రీనివాస్, కాంప్లెక్స్ హెచ్ఎంలు వేణు, గోపాల్‌రెడ్డి, కమల తదితరులు పాల్గొన్నారు.

టెన్త్ టాపర్‌కు రూ.10 వేల నగదు బహుమతి

స్టేషన్‌ఘన్‌పూర్ : పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించి మండలంలో టాపర్‌గా నిలిచిన విద్యార్థికి రూ.10 వేల నగదు బహుమతి ఇస్తానని హోప్ ఫౌండేషన్ ప్రతినిధి పల్లె రాజిరెడ్డి అన్నారు. మంగళవారం శివునిపల్లి జడ్పీ హైస్కూల్‌లో పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్‌తోపాటు మెటీరియల్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదో తరగతి వార్షిక పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థికి తమవంతుగా నగదు ప్రోత్సాహం అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం కుసుమ రమేశ్, ఉపాధ్యాయులు ప్రవీణ్‌కుమార్, జీ రవి, శ్రీధేవి, సురేఖ, రాధాకృష్ణ, శర్మ, రమేశ్, రజని, జ్యోతి, జానకి, అరుణ, రవి తదితరులు పాల్గొన్నారు.

పరిహారం ఇవ్వకుండా రోడ్డు పనులు చేపట్టొద్దు

ఆర్డీవోకు వినతిపత్రం అందజేస్తున్న బాధితులు

జనగామ, ఫిబ్రవరి 11 (నమస్తే తెలంగాణ) : జిల్లా కేంద్రం శివారు హైదరాబాద్ ఎన్.హెచ్–163 రోడ్డును ఆనుకొని పసరమడ్ల స్టేజీ వరకు నిర్మిస్తున్న బైపాస్‌రోడ్డులో ప్లాట్లు కోల్పోతున్న బాధితులకు పరిహారం చెల్లించాకే పనులు చేపట్టాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం ఆ పార్టీ కార్యాలయంలో బైపాస్‌లో ప్లాట్లు కోల్పోతున్న బాధితులతో సమావేశం నిర్వహించారు. కనకారెడ్డి మాట్లాడుతూ రైతులు, కార్మికులు, చిరు వ్యాపారులు, మధ్యతరగతి ఉద్యోగులు పైసాపైసా కూడబెట్టి పట్టణ శివారు ప్రాంతంలో ప్లాట్లు కొనుగోలు చేశారని తెలిపారు. అయితే అభివృద్ధి పేరుతో రాష్ట్ర ప్రభుత్వం బైపాస్ రోడ్డును నిర్మిస్తుండడంతో వందలాది మంది ఇళ్ల స్థలాలను కోల్పోతున్నారని వారు ఆవేదన చెందారు. అభివృద్ధి పేరుతో ప్రభుత్వం సామాన్యులకు అన్యాయం చేయొద్దన్నారు. నష్టపరిహారం అందించిన తరువాతే రోడ్డు పనులు చేపట్టాలని ఇటీవల సుప్రీంకోర్టు కూడా తీర్పు ఇచ్చిందన్నారు. మార్కెట్ రేటు ప్రకారం గజానికి రూ.15 వేల చొప్పున చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. బాధితులకు సీపీఎం అండగా ఉంటుందన్నారు.

ఆనారోగ్యంతో
ప్రభుత్వ ఉపాధ్యాయుడు మృతి

కోల భిక్షపతి (ఫైల్)

బచ్చన్నపేట, ఫిబ్రవరి11 : మండలంలోని కట్కూరు గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు కోల భిక్షపతి(48)ఆనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. భిక్షపతి ప్రస్తుతం మహబూబాద్ జిల్లా పెద్దవంగర మండలం గంట్లకుంట పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వర్తిస్తున్నారు. మంగళవారం అస్వస్థతకు గురికాగా కుటుంబ సభ్యులు జనగామలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ భిక్షపతి మృతి చెందారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

అక్రమ ఇసుక రవాణా అరికట్టేందుకు చర్యలు

తాటికొండ వాగు వద్ద ట్రెంచ్ కొట్టిస్తున్న ఎస్సై

స్టేషన్ ఘన్‌పూర్, ఫిబ్రవరి 11 : మండలంలోని తాటికొండలో అక్రమంగా ఇసుక రవాణ కొనసాగుతున్న నేపథ్యంలో దీని నివారణకు పోలీసులు చర్యలు చేపట్టారు. జనగామ డీసీపీ రాజమహేంద్రనాయక్ ఆదేశాల మేరకు మంగళవారం స్టేషన్‌ఘన్‌పూర్ సీఐ వేణు తాటికొండ వాగు నుంచి అక్రమంగా ఇసుక రవాణా జరగకుండా ఎస్సై వేణు, సిబ్బందితో కలసి ట్రెంచ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీఐ వేణు మాట్లాడుతూ వారం రోజులకోసారి పోలీసులు వాగు వద్ద ఏర్పాటు చేసిన ట్రెంచ్‌ను పరిశీలిస్తారని తెలిపారు. అనుమతి లేకుండా ఇసుక రవాణా చేస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

రెండు టిప్పర్లు, ట్రాక్టర్, జేసీబీ సీజ్

రఘునాథపల్లి : నిబంధనలకు విరుద్ధంగా మట్టిని తరలిస్తున్న రెండు టిప్పర్లు, ట్రాక్టర్, జేసీబీని పోలీసులు సీజ్ చేశారు. దీనికి సంబంధించిన వివరాలను స్థానిక ఎస్సై దూదమెట్ల నరేశ్‌యాదవ్ మంగళవారం వెల్లడించారు. మండలంలోని శివాజీనగర్‌కు చెందిన కొందరు ప్రభుత్వ అనుమతి లేకుండా మట్టిని తరలిస్తున్నారనే సమాచారంతో తహసీల్దార్ మోహ్సిన్‌తో కలిసి మంగళవారం పోలీసులు తనిఖీలు చేపట్టారు. అక్రమంగా మట్టిని తరలిస్తున్న రెండు టిప్పర్లు, ట్రాక్టర్, జేసీబీని సీజ్ చేశారు. నిందితులపై కేసు నమోదు చేసిన్నట్లు ఎస్సై తెలిపారు. తహసీల్దార్ మాట్లాడుతూ అనుమతులు లేకుండా మట్టి, ఇసుక తరలిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డికి కేసీఆర్ ఆశీర్వాదం

కేసీఆర్‌కు మొక్కను అందిస్తున్న ముత్తిరెడ్డి

జనగామ, ఫిబ్రవరి 11 (నమస్తే తెలంగాణ) : జనగామ మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి జన్మదినం సందర్భంగా మంగళవారం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఎర్రవెల్లిలోని ఫాంహౌస్‌లో కేసీఆర్‌ను కలిసి పుష్పగుచ్ఛంతోపాటు మొక్కను అందించి మాట్లాడారు. అనంతరం ముత్తిరెడ్డిని కేసీఆర్ ఆశీర్వదించారు.

పోలింగ్ స్టేషన్ల ముసాయిదా జాబితా ప్రదర్శన

పాలకుర్తి, ఫిబ్రవరి 11: స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఎదుట మంగళవారం పోలింగ్ స్టేషన్ల జాబితాను ఎంపీడీవో ఆవుల రాములు, ఎంపీఓ రవీందర్ ప్రదర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల కోసం 106 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేశామన్నారు. 11 నుంచి 13 వరకు పోలింగ్ స్టేషన్లపై అభ్యంతరాలుంటే ఫిర్యాదులు స్వీకరిస్తామన్నారు. ఈ నెల 13వ తేదీన అన్ని రాజకీయ పార్టీలతో ఎన్నికల నిర్వహణపై సమావేశం నిర్వహిస్తామని వారు పేర్కొన్నారు.

ఆర్డీవోకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

సేవాలాల్ జయంతిని జయప్రదం చేయాలి

జనగామ, ఫిబ్రవరి 11 (నమస్తే తెలంగాణ) : లంబాడి గిరిజనుల ఆరాధ్య దైవం సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకలను జయప్రదం చేయాలని జనగామ ఆర్డీవో గోపిరామ్ అన్నారు. మంగళవారం ఆర్డీవో కార్యాలయంలో జరిగిన సమావేశంలో గిరిజన సంఘాల నాయకులు పాల్గొన్నారు. బంజారా భవన్ నిర్మాణానికి స్థలం కేటాయించాలని కోరుతూ ఆర్డీవోకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ అధికారి రూప దేవి, జనగామ తహసీల్దార్ హుస్సేన్, సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవ కమిటీ సలహాదారు మూడ్ లక్ష్మణ్ నాయక్, గుగులోత్ లక్ష్మణ్ నాయక్, కమిటీ చైర్మన్ డాక్టర్ లకావత్ లక్ష్మీనారాయణ నాయక్, వైస్ చైర్మన్ అజ్మీర్ స్వామి నాయక్, ప్రధాన కార్యదర్శి వాంకుడోత్ అనిత, కోశాధికారి ధరావత్ శంకర్ నాయక్ పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి చేయూత

బచ్చన్నపేట, ఫిబ్రవరి 11 : మండలంలోని గంగాపూర్‌కు చెందిన బందారపు లక్ష్మి ఇటీవల మృతి చెందిన నేపథ్యంలో సామాజిక సేవా కార్యకర్త ఎడ్ల మధుసూదన్‌రెడ్డి చేయూతనందించారు. కుటుంబానికి మంగళవారం 50 కిలోల బియ్యం అందించారు.ఈ సందర్భంగా మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో పేదలను ఆదుకునేందుకు తనవంతు కృషి చేస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పిట్టల నర్సింహులు, నాయకులు జిల్లెల్ల దయాకర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, గాల్‌రెడ్డి, జ్యోతి ఉమాపతి, సదానందం, ధనుంజయ్, శ్యామ్‌కుమార్, జలంధర్‌రెడ్డి, నర్సమ్మ, దర్శన్, నజీర్ పాల్గొన్